తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ మంగళవారం 22 - 09 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 3

## సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..

# వినాయకునికి ప్రత్యేక పూజలు



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఆరెగూడెం రోడ్డులో పాత సినిమా థియేటర్ వద్ద సిద్ధి వినాయక ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద సోమవారం మోత్కూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవినేని అరవిందరాయుడు-సబిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుడు పారునంది హరిబాబుశర్మ పూజలు చేయించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ది వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు గజ్జి మల్లేష్, గనగాని రమేష్, పులిపాటి లక్ష్మినారాయణ, కడారు నర్సింహారెడ్డి, బిళ్లకంటి ఆనందం, సిహెచ్.సత్యం గౌడ్, డేగల మధు, కృష్ణారెడ్డి, గౌరారెడ్డి , జి.వెంకటేశ్వర్లు, ఇమ్మడి రమేష్, కూరాకుల అంజయ్య, బ్రహ్మచారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బీసీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు పానుగుల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా విజయ్ శేఖర్




ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా మొగిలి విజయ్ శేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నేరేడుగొమ్ము తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా విధులు నిర్వర్తించిన ఆయన డిప్యూటేషన్‌పై శాలిగౌరారం మండలానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన బిట్ల వరప్రసాద్ నేరడుగొమ్ము మండలానికి బదిలీ అయ్యారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**ప్రజావారధి/మోత్కూరు**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కొండ లక్ష్మణ్ విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహించారని తెలిపారు. స్వరాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమం సమయంలో




1969లో తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేశారని, మలి దశలో ఉద్యమంలో కూడా 2011 లో ఢిల్లీ వేదికగా 97 ఏళ్ల వయస్సులో ఉద్యమ పోరుబాట పట్టారని ఆయన సేవలను గుర్తు చేశారు. పేద వర్గాలతో పాటు రాష్ట్ర సాధన కోసం పరితపించిన లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ఎస్ పట్టణ అధ్యకుడు నిలిగొండ మత్స్యగిరి, కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మొరిగాల సురేష్, నల్లపోగుల వెంకన్న, భిక్షపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముశిపట్ల గ్రామశాఖ అధ్యక్షునిగా రమేష్



**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మండలం ముశిపట్ల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బుశిపాక రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఉపాధ్యక్షునిగా కొల్లూరి మల్లయ్య, కార్యదర్శిగా మాద కాశీంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, ఉప సర్పంచ్ నోముల అంజయ్య, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు కొల్లు రమేష్, చేవెళ్లి బీరయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాదారం ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి సత్కారం

ప్రజావారధి/శాలిగౌరారం

ప్రాంతీయ సాంస్కృతిక శిక్షణ కేంద్రం, మాదాపూర్‌లో సంకల్ప్ ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ సన్మానోత్సవ సభలో నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మాదారం పాఠశాల ఉపాధ్యాయులు సత్కారం పొందారు. ఈ సభలో నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం మాదారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ గౌరవ సత్కారం దక్కింది. గత పదేళ్లుగా వందశాతం ఉత్తీర్ణత, మండల ప్రథమ ర్యాంకు సాధిస్తూ బాసర ట్రిపుల్ ఐటీ సీటు సాధించినందుకు ఈ పురస్కారం లభించింది. ప్రధానోపాధ్యాయులు లగిశెట్టి సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్న శ్రీనివాస్,




సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నల్ల చక్రపాణి, వ్యాయామ ఉపాధ్యాయులు (వాలంటీర్) ఎండి.మైబు సంకల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రోజీ, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ ఆదిలక్ష్మి, యాకన్నాచారి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం



ప్రజావారధి/శాలిగౌరారం

తెలంగాణ గ్రామపంచాయతీ శాలిగౌరారం మండల వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సట్టు వెంకన్న (వల్లాల), ప్రధాన కార్యదర్శిగా చర్లపల్లి వెంకటేశ్వర్లు (పెర్కకొండారం), ఉపాధ్యక్షులుగా



వంగూరి మన్సూర్ (అంబారిపేట), వేల్పుల నాగరాజు, కోశాధికారిగా జేరిపోతుల ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా బోడ నర్సింహ, పోయిలపాక యట్టయ్యతో పాటు మరో 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.